## బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు

**కమలాపూర్:** బీఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిపై బుధవారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద కేసు నమోదు చేసినట్లు హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బొలుమల్ల సంజీవ్ తెలిపారు. మంగళవారం కమలాపూర్ బస్టాండ్ వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో 'నన్ను గెలిపించకపోతే నా కుటుంబ సభ్యులం (భార్య, కూతురుతో సహా) ముగ్గురం ఇక్కడే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటాం. గెలిపిస్తే విజయ యాత్రకు వస్తా. లేదంటే 4న మీరే మా శవయాత్రకు రండి' అంటూ వ్యాఖ్యలు చేసి కౌశిక్‌రెడ్డి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఎన్నికల ప్రవర్తనా నియమావళి మండల అధికారి, ఎంపీడీవో గుండె బాబు కమలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద కౌశిక్‌రెడ్డిపై 171సీ, 171ఎఫ్, 188, 506 ఐపీసీ, 123 ఆర్పీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## వార్ రూం... వేదికగా..

(మొదటి పేజీ తరువాయి)

సంఘానికి ఫిర్యాదు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్‌ను నిర్వహించాలంటూ ఆయన మీడియాలో పిలుపునివ్వడం, 144 సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కార్యాలయంలో రక్తదానం లాంటి కార్యక్రమాలు నిర్వహించడంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీపీసీసీ ఎన్నికల సమన్వయ కమిటీ చైర్మన్ జి.నిరంజన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాశారు. అదేవిధంగా తెలంగాణలో ఓటు హక్కు ఉండి ఏపీలో నివసిస్తున్న వారిని ఎలాంటి ఆంక్షలు లేకుండా ఏపీ నుంచి తెలంగాణకు వచ్చి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఎవరెక్కడ ఉన్నారంటే...!:** ఉదయం ప్రత్యేక పూజల అనంతరం రేవంత్‌రెడ్డి.. జూబ్లీహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లారు. రాత్రికి కొడంగల్‌కు చేరుకున్నారు. గురువారం కొడంగల్‌లోని జెడ్పీహెచ్ఎస్ పోలింగ్ బూత్‌లో ఆయన ఓటు వేయనున్నారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బుధవారమంతా మధిర నియోజకవర్గంలోనే ఉన్నారు. కార్యకర్తలతో తీరిక లేకుండా భేటీలు జరిపారు. మండలాలు, గ్రామాలు, పోలింగ్ బూత్‌ల వారీగా పోలింగ్ ఏర్పాట్లపై పార్టీ ముఖ్య నేతలతో సమాలోచనలు జరిపారు. జ్వరంతో బాధపడుతున్నప్పటికీ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌లోని తన నివాసం నుంచి పోలింగ్ ఏర్పాట్లపై పార్టీ కేడర్‌తో సమీక్షించారు.

## నేడు చింతమడకకు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

13వ బూత్‌లో ఓటు వేస్తారు. ఆ తర్వాత సీఎం తిరిగి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కు చేరుకుని పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తారని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు ఖైరతాబాద్, మంత్రి హరీశ్‌రావు సిద్దిపేట భారత్‌నగర్‌లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. సీఎం చింతమడకకు వస్తున్న క్రమంలో భద్రతా ఏర్పాట్లు చేపట్టామని సీపీ శ్వేత తెలిపారు.

### అభ్యర్థులకు, నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం

అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియడం, బుధవారం 'సైలెన్స్ పీరియడ్' కావడంతో గురువారం జరిగే పోలింగ్ ప్రక్రియ, అందుకు సంబంధించి పార్టీ పరంగా ఏర్పాట్లపై బీఆర్ఎస్ నేతలు దృష్టి సారించారు. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి పోలింగ్ కోసం పార్టీ సన్నద్ధతపై ఆరా తీశారు. కొందరు పార్టీ అభ్యర్థులు, నేతలతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రచార సరళి, క్షేత్రస్థాయి పరిస్థితిపై నిఘా వర్గాలు, వివిధ సంస్థల నుంచి అందిన నివేదికలను పరిశీలించి అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. చివరి ఓటు పోలయ్యేంత వరకు పార్టీ పోలింగ్ ఏజెంట్లు బూత్‌లలోనే ఉండేలా చూసుకోవాలని, పార్టీ అనుకూల ఓటరు బూత్‌కు వెళ్లేలా పార్టీ కేడర్ దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.

## బీజేపీ అధికార ప్రతినిధిగా బండారు విజయలక్ష్మి



**హైదరాబాద్:** బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె బండారు విజయలక్ష్మిని కేంద్రమంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి నియమించారు. బీజేపీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమైన విజయ లక్ష్మి ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ పటిష్టతకు కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు నియా మక లేఖలో కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇంజనీ రింగ్ (ఈసీఈ) పట్టభద్రురాలు, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) నుంచి ఎంబీ ఏ పట్టా పొందిన విజయలక్ష్మి 2020 నుంచి 'అలయ్ బలయ్'ఫౌండేషన్ చైర్ పర్సన్‌గా ఆ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పదేళ్లుగా బీజేపీ లో విజయలక్ష్మి క్రియాశీల సభ్యురాలిగా కొన సాగుతున్నారు. 2019 బీజేపీ సభ్యత్వ డ్రైవ్ సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాల నుంచి ఐదువేల మంది కంటే ఎక్కువ సభ్యులను నమోదు చేశారు. విద్యార్థులు, సీనియర్ సిటిజన్లు, నిరుద్యోగ యువతకు సహాయం, అ వసరమైన వారికి వైద్య సహాయం అందించేందుకు దివంగత సోదరుడు వైష్ణవ్ బండారు స్మృత్యార్థం వీబీ ఫౌండేషన్‌ను స్థాపించి వివిధ సామాజికసేవకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## ఫోన్‌లో లెఫ్ట్ నేతల మంతనాలు

### ప్రచారం ముగిసినప్పటి నుంచి పర్యవేక్షణపై దృష్టి

### కొత్తగూడెంలో కూనంనేని, తెల్దార్‌పల్లిలో తమ్మినేని

హైదరాబాద్: ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో సీపీఐ, సీపీఎంల రాష్ట్ర కార్యదర్శులు కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం అంతర్గతంగా పార్టీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. కార్యకర్తలతో ఫోన్‌లో మాట్లాడుతూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. తమ ఓట్లను పక్కాగా వేయించుకునేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు పార్టీల కార్యదర్శులు స్వయంగా పోటీలో ఉండగా, రాష్ట్రవ్యాప్తంగా కూడా పార్టీని పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిపై పడింది.

**కొత్తగూడెం కేంద్రంగా కూనంనేని..:** కాంగ్రెస్, సీపీఎం మద్దతుతో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం నియోజకవ ర్గంలో పోటీలో ఉన్నారు. తనకు సీటు ఖరారైనప్ప టి నుంచీ ఆయన నియోజకవర్గంలోనే తీరికలేకుండా ప్రచారంలో ఉండిపోయారు. ప్రచారం ముగిసి న తర్వాత బుధవారం నాడంతా ఆయన కొత్తగూ డెంలోనే ఉండి పర్యవేక్షణపైనే దృష్టిసారించారు. మంగళవారం కూడా ప్రచారం ముగిసిన వెంటనే పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు. గడిచిన రెండు వారాలుగా జరుగుతున్న ప్రచార తీరు తెన్నులను బేరీజు వేసుకుంటున్నారు. ప్రతీ బూత్ మీద ప్ర త్యేక శ్రద్ధ పెడుతున్నారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలతో సమ న్వయం చేసుకుంటున్నారు.

**తెల్దార్‌పల్లి కేంద్రంగా తమ్మినేని వ్యూహాలు..:** సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాలేరు నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లతో పొత్తు చిత్తు కావడంతో ఈ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా బరిలో ఉన్న విషయం తెలిసిందే. తన అభ్యర్థిత్వం ఖరారయ్యాక ఆయన పూర్తిగా పాలేరు నియోజకవర్గంపైనే దృష్టిసారించారు. బుధవారం రోజంతా తన సొంతూరు తెల్దార్‌పల్లి నుంచే వ్యూహాలు రచిస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేస్తున్న 19 స్థానాల్లోనూ పరిస్థితిని ఆయన సమీక్షిస్తున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులతో మాట్లాడుతున్నారు. మరోవైపు పాలేరులో తన గెలుపునకు ఉన్న అవకాశాలపైనా ఆయన దృష్టిసారించారు. పార్టీ గ్రామస్థాయి నాయకులతో పాటు తటస్థులైన పెద్దలతోనూ ఆయన మంతనాలు జరుపుతున్నారు.

# సిరా చుక్క..తీర్పు రాసే వేళ..

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ఎంపీలు రేవంత్‌రెడ్డి(కొడంగల్, కామారెడ్డి), ఉత్తమ్ (హుజూర్‌నగర్), కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి(నల్గొండ)బీ భాజపా పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్(కరీంనగర్), సోయం బాపురావు(బోథ్), అర్వింద్(కోరుట్ల)బీ భారాస ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి(దుబ్బాక) రంగంలో ఉన్నారు. భారాస ఎమ్మెల్సీలు కౌశిక్‌రెడ్డి(హుజూరాబాద్), పల్లా రాజేశ్వర్‌రెడ్డి(జనగామ), కడియం శ్రీహరి(స్టేషన్‌ఘన్‌పూర్)బీ కాంగ్రెస్ నుంచి టి. జీవన్‌రెడ్డి(జగిత్యాల), కసిరెడ్డి నారాయణరెడ్డి (కల్వకుర్తి) పోటీ చేస్తున్నారు.

**30 స్థానాల్లో కీలక నేతల పోటీ:** రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 30 చోట్ల కీలక నేతలు రంగంలో ఉండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో మరోమారు పోటీ చేస్తుండగా ఇక్కడ భాజపా నుంచి మాజీ మంత్రి ఈటల రాజేందర్ తలపడుతున్నారు. కేసీఆర్ బరిలో నిలిచిన మరో స్థానం కామారెడ్డిలో రేవంత్‌రెడ్డి పోటీ చేస్తుండగా భాజపా కూడా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ నాలుగోసారి సిరిసిల్ల బరిలో దిగారు. గత ఎన్నికల్లో ఆయన భారీ ఆధిక్యంతో విజ యం సాధించారు. ఈసారి కాంగ్రెస్‌తో పాటు, భాజపా కూడా బలం నిరూపించుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. సిద్దిపేటలో భారాస కీలకనేత, మంత్రి హరీశ్‌రావు మరోసారి పోటీలో నిలిచారు. మంత్రి గంగుల కమలాకర్ కరీంనగర్‌లో భారాస నుంచి, బండి సంజయ్ భాజపా తరఫున అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇదే జిల్లాలోని హుజూరాబాద్‌లో ఈటల రంగంలో ఉండడంతో భారాస ఈ స్థానాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. కాంగ్రెస్ ప్రత్యేక దృష్టిసారించడంతో ఎన్నిక చర్చనీయాంశంగా మారింది.

**నిర్మల్‌లో పాత ప్రత్యర్థుల మధ్య ముక్కోణపు పోటీ:** మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పోటీ చేస్తున్న నిర్మల్‌లో పాత ప్రత్యర్థుల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. ఇక్కడ భాజపా అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీహరిరావు బరిలో ఉన్నారు. సిర్పూరు కూడా ఆసక్తికర పోరుకు వేదికైంది. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే, భారాస సీనియర్ నేత కోనేరు కోనప్ప పోటీ చేస్తుండగా బీఎస్పీ తరఫున ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ రంగంలో ఉన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే పాల్వాయి పురుషోత్తంరావు తనయుడు పాల్వాయి హరీశ్ భాజపా తరఫున, కాంగ్రెస్ అభ్యర్థిగా రావి శ్రీనివాస్ బరిలో ఉన్నారు. మంథనిలో కాంగ్రెస్ కీలక నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు, భారాస అభ్యర్థి, జడ్పీ ఛైర్మన్ పుట్టా మధు మరోమారు పోటీపడుతున్నారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి పోటీ చేస్తున్న బాల్కొండలో ముక్కోణపు పోటీ ఉంది. బాన్సువాడలో స్పీకర్, సీనియర్ నేత పోచారం శ్రీనివాస్‌రెడ్డి మరోమారు బరిలో దిగారు. జీహెచ్ఎంసీ పరిధిలో మేడ్చల్, మహేశ్వరం, సనత్‌నగర్‌లలో ముగ్గురు మంత్రులు రంగంలో ఉండటంతో ఈ స్థానాలపై ఉత్కంఠ ఉంది. వాటిపై కాంగ్రెస్, భాజపా ప్రత్యేక దృష్టిసారించాయి. మేడ్చల్ నుంచి మంత్రి మల్లారెడ్డి మరోసారి బరిలో ఉన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నుంచి పోటీ చేస్తున్నారు. సనత్‌నగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, భాజపా సీనియర్ నేత మర్రిశశిధర్‌రెడ్డి బరిలో ఉండగా కాంగ్రెస్ కోట నీలిమను పోటీకి దించింది.

**అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ఖమ్మం:** ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ చాంద్రాయణగుట్ట నుంచి మరోమారు పోటీ చేస్తున్నారు. పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలు ఆసక్తికరంగా మారాయి. పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మరోమారు బరిలో నిలిచారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో భారాస సిట్టింగ్ ఎమ్మెల్యే స్థానంలో పార్టీ సీనియర్ నేత కడియం శ్రీహరి పోటీ చేస్తుండటంతో ఉత్కంఠ నెలకొంది. ధర్మపురి నుంచి మరోమారు మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ నుంచి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, భాజపా నుంచి ఎస్.కుమార్ తలపడుతున్నారు. ఖమ్మం స్థానం రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. మంత్రి పువ్వాడ అజయ్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇక్కడ పోటీపడుతున్నారు. ఈ స్థానాన్ని భారాస, కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. పాలేరులో కాంగ్రెస్ నుంచి గెలిచిన కె.ఉపేందర్‌రెడ్డి భారాస నుంచి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ నుంచి రంగంలోకి దిగారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా బరిలో ఉండటంతో ఇక్కడ పోరు ఆసక్తికరంగా ఉంది. కొత్తగూడెంలో భారాస నుంచి మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావుల మధ్య ముక్కోణపు పోరు జరుగుతోంది. మధిర నుంచి మరోమారు సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క తలపడుతున్నారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌రెడ్డి పాత ప్రత్యర్థులు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావులను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ ముఖ్యనేత, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్‌లో, మరో కాంగ్రెస్‌నేత, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్గొండలో బరిలో ఉన్నారు. మునుగోడులో భారాస సిట్టింగ్ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, భాజపా నుంచి కాంగ్రెస్‌లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, భాజపా అభ్యర్థి చెలమల కృష్ణారెడ్డిల మధ్య త్రిముఖపోటీ నెలకొంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రంగంలో ఉండటంతో కొడంగల్ పోరు ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నుంచి మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి బరిలో ఉన్నారు. వనపర్తిలో మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. కొల్లాపూర్‌లో కాంగ్రెస్ నుంచి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు పోటీ చేస్తుండగా భారాస, భాజపా అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క (శిరీష) బరిలో ఉన్నారు.

## వ్యాక్సిన్ లేని కరోనా కాంగ్రెస్: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అన్ని స్థానాలను క్లీన్‌స్వీప్ చేస్తాం. హైదరాబాద్‌లో ప్రస్తుతం బీఆర్ఎస్ గాలి వీస్తోంది. విపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిథ్యం వహిస్తున్న ములుగు, హుజూరాబాద్, గోషామహల్ తదితర చోట్ల గెలుస్తాం. రంగారెడ్డిలో రెండు మూడు చోట్ల గట్టి పోటీ ఉంది. కాంగ్రెస్‌లో ఆఫీసులో తయారవుతున్న సర్వేలను పక్కన పెడితే గతంలో గెలిచిన 88 సీట్ల కంటే ఎక్కువే గెలుస్తాం. సాధారణ ప్రజలను తక్కువ అంచనా వేయొద్దు. రేవంత్‌రెడ్డి అటు కొడంగల్, ఇటు కామారెడ్డిలో రెండో చోట్లా ఓడిపోతారు. సర్పంచ్‌లు మొదలుకుని ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేసేందుకు రేవంత్ భారీగా డబ్బులు వెదజల్లుతున్నారు. రేవంత్ రెడ్డి సోదరుడు స్వతంత్ర అభ్యర్థి పోలింగ్ ఏజెంట్ అని చెప్పుకుంటూ కామారెడ్డిలో మకాం వేశారు."అని ఆరోపించారు. "కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నదే ఈ ఎన్నిక. ప్రభుత్వ వ్యతిరేక ఓటు 49శాతం దాటకుంటే మేము విజయం సాధించినట్లే కదా. కేవలం 39 శాతం ఓట్లతోనే మోదీ దేశ ప్రధాని అయ్యారు'అని కేటీఆర్ గుర్తు చేశారు.

**హరీశ్ నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసు ఇవ్వాల్సింది:** 'కాంగ్రెస్ ఫిర్యాదుతోనే రైతు బంధు ఆగింది. ఉత్తమ్ డిల్లీకి వెళ్లి పిర్యాదు చేస్తే, రేవంత్ నవంబర్ 25న లేఖ రాశారు. 11 సార్లు రైతుబంధు పంపిణీ చేశాం. కొత్త పథకం కానప్పుడు నిలిపివేయడం ఎందుకు. పీఎం కిసాన్ పథకం నిధులు జమ చేస్తే కాంగ్రెస్ ఎందుకు అభ్యంతరం చెప్పలేదు. రైతుబంధు పథకం విషయంలో మంత్రి హరీశ్‌రావు నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయనకు నోటీసు జారీ చేసి సంజాయిషీ అడగాలి. రైతుబంధును నిలిపివేసి రైతులను శిక్షించడం ఎందుకు. ఈసీ నిర్ణయాన్ని ఎత్తి చూపించడం మాత్రమే మా ఉద్దేశం. కేసీఆర్ ఉన్నంత వరకు రైతుబంధు పథకం అమలవుతుంది. డిసెంబర్ 5 తర్వాత మళ్లీ వచ్చేది మా ప్రభుత్వమే కాబట్టి వెంటనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తాం. డిసెంబర్ 9న తెలంగాణపై ప్రకటన వచ్చిన రోజును గుర్తు చేసుకుంటూ వివిధ కార్యక్రమాలు ఉంటాయి. వచ్చే ప్రభుత్వంలో టూరిజం శాఖను తీసుకుని రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ఉంది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

### స్టీఫెన్ రవీంద్ర కొత్త చొక్కా ఇచ్చారు

దీక్షా దివస్ సందర్భంగా నవంబర్ 30 నుంచి డిసెంబర్ 9 వరకు జరిగిన ఘటనలను తలుచుకుంటూ కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. నవంబర్ 29న కేసీఆర్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించడం మొదలుకుని, డిసెంబర్ 10 వరకు జ రిగిన పరిణామాలు, తాను వరంగల్ జైలులో గడి పిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. దీక్ష సమయంలో నిమ్స్ ఆసుపత్రి వద్ద మఫ్టీలో ఉన్న ఓ పోలీసు అధికారి కేసీఆర్ ప్రాణాలకు హాని ఉందంటూ చేసిన హడావుడితో తాను, తనకు టుంబం ఆవేదన పడిన తీరును వివరించారు. కేంద్రం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన కస రత్తు, దీక్ష విరమణ తదితర పరిణామాలను వెల్లడించారు. ఉద్యమ సమయంలో తన చొక్కా చింపిన పోలీ సు అధికారి స్టీఫెన్ రవీంద్ర తర్వాత కొత్త చొక్కా పంపిన విషయాన్ని గుర్తుకు చేసుకున్నారు.

## పోలింగ్ సన్నద్ధతపై కిషన్‌రెడ్డి ఆరా

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచి పోటీలో ఉన్న పార్టీ అభ్యర్థులతో ఆయన ఫోన్లో మాట్లాడి ఓటింగ్‌కు సన్నద్ధమవుతున్న తీరు, ఆయా అసెంబ్లీ స్థానాల్లో పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ సాఫీగా, శాంతియుతంగా జరగడంపై దృష్టి పెట్టాలని, గొడవలకు తావివ్వని విధంగా అభ్యర్థులు, పార్టీ నాయకులు వ్యవహరించాలని సూచించినట్టు సమా చారం. బుధవారం ఉదయమే ఆయన చార్మినార్ శ్రీభాగ్య లక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, రాష్ట్రం అవినీతి రహితంగా, జిప్రజాస్వామ్యయుతంగా వెల్లివిరియాలని అమ్మవారిని కోరు కున్నట్టు కిషన్‌రెడ్డి తెలియజేశారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం బషీర్‌బాగ్‌లోని అమ్మవారి దేవాలయం లో పూజలు నిర్వహించారు. తరువాత నాంపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాల యానికి చేరుకుని ఎన్నికలకు సంబం ధించిన సమీక్షలో నిమగ్న మయ్యారు. గత కొన్ని రోజులుగా ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో పాటు, నగరంలోని పలు నియోజ కవర్గాలలో కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

## అనుకూల ఓటింగ్‌ను పెంచాలి

### అభ్యర్థులకు, బూత్ కమిటీలకు బీజేపీ దిశానిర్దేశం

### ప్రలోభాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన

**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పోటీ చేస్తున్న 111 నియోజకవర్గాల్లో పార్టీ అనుకూల ఓటింగ్‌ను, మరి ముఖ్యంగా పోలింగ్ శాతాన్ని పెంచే చర్యలపై బీజేపీ దృష్టి పెట్టింది. గురువారం పోలింగ్ సందర్భంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, పార్టీ అనుకూలురు ఓటు వేసేలా చూడటంతో పాటు పోలింగ్ బూత్‌లలో ఎలాంటి అక్రమా లు, అవకతవకలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అధ్యక్షులు, అభ్యర్థులు, పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులకు రాష్ట్రపార్టీ ముఖ్య నేతలు సూచించినట్టు తెలిసింది. ఇతర పార్టీల అభ్యర్థులు, నాయకులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా ఓ కన్నేసి ఉంచాలని, ఎక్కడైనా ఇలాంటి సూచనలు కన్పిస్తే వెంటనే ఈసీ విజిల్ యాప్‌ను వినియోగించుకుని ఫిర్యాదులు నమోదు చేయాలని పేర్కొన్నట్టు సమాచారం. బుధవారం పార్టీ కార్యాలయం నుంచి వివిధ నియోజకవర్గాల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు, పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షులు, ఆపై స్థాయి నాయకులు, జిల్లా ్యఅధ్యక్షులతో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉదయం నుంచి పోలింగ్ ముగిసే దాకా బూత్ కమిటీల సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ సరళిపై ఏవైనా అభ్యంతరాలుంటే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గంట గంటకు ఓటింగ్ సరళిని, శాతాలను ప్రత్యేక దృష్టితో గమనించాలని చెప్పారు.

# నాడు కేసీఆర్‌ను కాపాడింది మీరే

### ఆయన్ను రక్షించి ప్రజల ఆకాంక్షలను సజీవంగా ఉంచారు

### స్వరాష్ట్రాన్ని సాకారం చేసేందుకు నిమ్స్ డాక్టర్లు చేసిన కృషి చిరస్మరణీయం

### 2009లో కేసీఆర్ ఆమరణ దీక్ష సందర్భంలో సేవలందించిన వైద్య బృందానికి కేటీఆర్ సన్మానం



**హైదరాబాద్:** దీక్షాదివస్ సందర్భంగా తెలంగాణ సాధన కోసం 2009లో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేసినప్పుడు వైద్య సేవలు అందించిన నిమ్స్ వైద్య బృందాన్ని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారక రామారావు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యుల బృందం నాటి సంఘటనలు, అప్పటి భావోద్వేగాలను నెమరు వేసుకున్నారు. 11 రోజులపాటు కేసీఆర్ ఆరోగ్యానికి సంబంధించి ఆందోళన చెందామని ఆయన ప్రాణానికి ముప్పు కలుగుతుందన్న భయాందోళన తమను వెంటాడేదన్నారు. ఒకవైపు సీఎం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే మరో వైపు అప్పటి ప్రభుత్వ అధికారులు, పోలీసు ఉన్నతాధికా రులు, కేంద్ర ప్రభుత్వ పెద్దల నుంచి వచ్చిన అనేక రకాల ఒత్తిడిలను తట్టుకోవడం తమకు ఒక సవాలుగా ఉండేదని గుర్తు చేసుకున్నారు. కేసీఆర్ ఏడు రోజుల తర్వాత కూడా తమ నిరాహార దీక్షను కొనసాగించేందుకు నిర్ణయం తీసుకున్నప్పుడు ఆయన ప్రాణా లకు ముప్పు వాటిల్లుతుందేమోనని భయం కలిగిందన్నారు. అయితే ఆయన శారీరకంగా పూర్తిస్థాయిలో బలహీనంగా మారినా, ఆరోజు తన దీక్ష కొనసాగించే ముందు మానసికంగా అత్యంత దృఢంగా ఉండడం తోనే అన్ని రోజులు దీక్ష కొనసాగించగలి గారని ఆ నాటి పరిస్థితులను గుర్తుకు తెచ్చారు.

**మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉం టుంది:** కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష సందర్భంగా నిమ్స్ వైద్య బృందం అందించిన సేవలకు తమ కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుందని కేటీ రామారావు భావోద్వేగంతో అన్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను కాపాడుకుంటూనే మరోవైపు కుటుంబ సభ్యులుగా కేసీఆర్ ఆరోగ్యం పట్ల తమకు ఆందోళన ఉండేదన్నారు. ఆయన పట్టుదల, మొండితనం వల్లనే నిరాహార దీక్షను కొనసాగించగలిగారని చెప్పారు. అయితే ఒక కుటుంబ సభ్యుడిగా అనేక సందర్భాల్లో ఆందోళనకు గురైనప్పుడు నిమ్స్ వైద్య బృం దం అందించిన మనోధైర్యం ఎప్పటికీ మరు వలేమన్నారు. అత్యంత సంక్లిష్టమైన సంక్షోభ సమయంలో తమ కుటుంబానికి అండగా ఉండడమే కాకుండా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సజీవంగా నిలిపి స్వరా ష్ట్రాన్ని సాకారం చేసేందుకు సహకరించిన వైద్య బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపి వారిని సత్కరించి జ్ఞాపికను బహూకరిం చారు.